RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA

మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం

వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న మన సాక్షి గొంతుక (RNI:TGTEL/25/A0237) తెలుగు దినపత్రిక మరియు మన సాక్షి గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సీ ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.

Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ ఆంధ్రప్రదేశ్ సంపుటి: 01 సంచిక: 33 పేజీలు: 04 గురువారం 17 జులై 2025

# మేడిగడ్డమీద కూర్చుని చర్చిద్దాం.



మన సాక్షి గొంతుక డెస్క్ రేవంత్ రెడ్డికి మాజీ మంత్రి కేటీఆర్ సవాల్ విసిరారు. సీఎం రేవంత్ రెడ్డి పదే పదే మేడిగడ్డ బరాజ్ కూలిందంటున్నారు.. దమ్ముంటే అదే మేడిగడ్డమీద కూర్చుని చర్చపెడుదాం వస్తావా అంటూ సవాల్ విసిరారు మాజీ మంత్రి కేటీఆర్.నాగార్జునసాగర్ కట్టపైన చర్చకు వస్తావా అని రేవంత్ రెడ్డి సవాల్ విసురుతున్నారు. నాగార్జున సాగర్ మీద కాదు.. ముందు మేడిగడ్డ బ్యారేజ్ మీద చర్చకు రావాలి. ఇప్పటికే మా సీనియర్ నాయకులు మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి మేడిగడ్డ బరాజ్ వద్దకు వెళ్లి వచ్చి మరి సవాల్ విసిరిండు. తుంగతుర్తి సూర్యాపేట నియోజకవర్గం చివరి మడి వరకు నీరు ఇచ్చిన నాయకుడు కేసీఆర్ అని రేవంత్ కు తెలుసు. అయినా కూడా రేవంత్ రెడ్డి అబద్దాలు మాట్లాతున్నాడు. ఆయన పదే పదే తన దగ్గర బడ్జెట్ లేదని తప్పించుకుంటున్నాడు. ఏమైనా అంటే నన్ను కోసుకుని తింటారా అంటున్నాడు. రానున్న స్థానిక సంస్థల్లో ప్రజలు సరైన బుద్ధి చెప్తారు అంటూ చెప్పారు కేటీఆర్.



# తెలుగురాష్ట్రాల సీఎంల భేటీ

మన సాక్షి గొంతుక డెస్క్ రాష్ట్రాల నీటి వనరులపై కీలక చర్చలకు కేంద్రం వేదికైంది. కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్ అధ్యక్షతన ఢిల్లీలో నిర్వహించిన సమావేశానికి తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు హాజరయ్యారు.సమావేశంలో ఇరు రాష్ట్రాల మధ్య నీటి పంపిణీ, ప్రాజెక్టుల వినియోగం, పరస్పర సహకారం వంటి అంశాలపై చర్చ జరిగింది. తెలుగు రాష్ట్రాల మధ్య సాగుతున్న నీటి వివాదాల పరిష్కారానికి ఇది ఒక మైలురాయిగా భావిస్తున్నారు.

# మహాలక్ష్మి 2,500 పథకం




మన సాక్షి గొంతుక డెస్క్ మహాలక్ష్మి పథకంలో భాగంగా 18-55 ఏళ్ల మహిళలకు నెలకు రూ. 2,500 ఆర్థిక సాయం అందించే దిశగా కాంగ్రెస్ సర్కార్ సిద్ధం అవుతోంది. ఈ మేరకు అధికారులు విధి విధానాలను రూపొందిస్తున్నారు.స్థానిక సంస్థల ఎన్నికలకు ముందే మహిళల ఖాతాల్లోకి రూ. 2,500 జమ కానున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే రైతులకు రైతు భరోసా నగదు జమ చేసిన ప్రభుత్వం.. మహిళలకు సైతం ఈ పథకాన్ని అమలు చేసి ఎన్నికల్లోకి వెళితే మరింత లాభసాటిగా ఫలితాలు ఉంటాయని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. ఇప్పటికే అధికారులు సెర్ప్, మెప్మా నుంచి మహిళల వివరాలను తీసుకున్నట్లు సమాచారం అందుతోంది. తెల్ల రేషన్ కార్డు కలిగిన మహిళలను లబ్ధిదారులుగా ఎంపిక చేయనున్నారు.

# వార్నింగ్ ఇస్తున్నా, వడ్డీతో సహా చెల్లిస్తా..

## వైఎస్ జగన్ సంచలన వ్యాఖ్యలు!



మన సాక్షి గొంతుక డెస్క్ తమపై ఎన్ని తప్పుడు కేసులు పెట్టినా.. భయపడేది లేదు, ప్రజల తరపున పోరాటం ఆగేది లేదు అని వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ తెలిపారు. పెట్టిన తప్పుడు కేసులకు వడ్డీతో సహా చెల్లిస్తాం అని వార్నింగ్ ఇచ్చారు.మహా అయితే కూటమి ప్రభుత్వం మరో మూడేళ్లు ఉంటుందని, ఆ తర్వాత అన్నీ చెల్లిస్తామని హెచ్చరించారు. రాష్ట్రాన్ని శ్రీలంక చేస్తున్నారని తమపై అబాండాలేశారని, సీఎం చంద్రబాబు ఏడాదిలోనే రూ.లక్షా 75 వేల కోట్లు అప్పులు చేశారని విమర్శించారు. ఎవరికీ ఏ స్కీమ్ ఇచ్చింది లేదు అని, మరి ఎవరి జేబుల్లోకి డబ్బులు వెళ్లాయో తెలియదన్నారు. చంద్రబాబు ఇప్పటికైనా తప్పు తెలుసుకో అని, ఆలోచన మార్చుకో అని వైఎస్ జగన్ సూచించారు.



# దేశంలోని రైతులకు తీపికబురు

మన సాక్షి గొంతుక డెస్క్ కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ కేబినెట్ నిర్ణయాలను మీడియాకు వెల్లడించారు. ఈ భేటీలో భాగంగా పీఎం ధన్‌ధాన్య కృషి యోజన పథకాని కి ఆమోదం తెలిపినట్లుగా వెల్లడించారు. ఈ పథకం ద్వారా దేశ వ్యాప్తంగా ఉన్న 1.70 కోట్ల మంది రైతులకు ప్రత్యక్ష్యంగా లబ్ధి చేకూరనుందని పేర్కొన్నారు. దేశంలో వ్యవసాయ ఉత్పాదకతను పెంచడం, పంట వైవిధ్యతను ప్రోత్సహించడం, పంచాయతీ స్థాయిలో పంటకోత తర్వాత నిల్వలను బలోపేతం చేయడం, నీటిపారుదల మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం, రైతులకు స్వల్ప, దీర్ఘకాలిక రుణ లభ్యతను పెంచడం ఈ పథకం లక్ష్యమని తెలిపారు

# 'స్థానిక' స్థానాలు ఖరారు

మన సాక్షి గొంతుక డెస్క్ గ్రామీణ స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ త్వరలో వెలువడనున్న నేపథ్యంలో రాష్ట్రంలో జెడ్పీపీ, జెడ్పీటీసీ, ఎంపీటీసీ, ఎంపీపీ స్థానాలను ఖరారు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది.అప్పుడు 32 జెడ్పీపీలు, ఎంపీపీ, జెడ్పీటీసీ స్థానాలు 570 చొప్పున, ఎంపీటీసీలు 5,817, గ్రామ పంచాయతీలు 12,848 ఉన్నాయి. దీనిని బట్టి చూస్తే ఇప్పుడు 1 జెడ్పీపీ, నాలుగు జెడ్పీటీసీ, నాలుగు ఎంపీపీలు, 44 ఎంపీటీసీ స్థానాలు, 70 గ్రామపంచాయతీలు తగ్గాయి.

# రేవంత్ మాటలకు చేతలకు పొంతన లేదు




మన సాక్షి గొంతుక డెస్క్ రేవంత్ మాటలకు చేతలకు ఏమాత్రం పొంతన లేదనిమాజీ మంత్రి హరీష్ రావు చురకలంటించారు. తెలంగాణలో అధికారిక భవనం ఉన్న రేవంత్ ఓ సెవన్ స్టార్ హోటల్‌లో ఎందుకు విలేకరుల సమావేశం పెట్టిండ్రు అంటూ నిలదీశారు. క్లబ్‌లకు పబ్బులకు రానంటూ డిల్లప్‌లు ఇచ్చిన రేవంత్.. సెవన్ స్టార్ హోటల్స్‌కు మాత్రమే పోతారంటూ సెటైర్లు వేశారు." అర్ధరాత్రి జరిగిన చీకటి ఒప్పందం ఏమిటి. ఎందుకు ఢిల్లీకి పోయావు రేవంత్ రెడ్డి సమాధానం చెప్పు. గతంలో నీతి అయోగ్ మీటింగ్ కు పోను అని అసెంబ్లీలో చెప్పిన రేవంత్ రెడ్డి, ఆ తర్వాత నీతి అయోగ్ మీటింగ్ లో అటెండ్ అయ్యారు. ఊసరవెల్లి కూడా రేవంత్ ను చూసి సిగ్గుపడుతుంది. బనకచర్ల అంశం నేటి ఎజెండాలో లేనప్పుడు ఆపమనే ముచ్చటే రాదు అని రేవంత్ రెడ్డి బుకాయించిండు. అజెండాలో మొట్ట మొదటి అంశం గోదావరి బనకచర్ల ప్రాజెక్టు. కానీ ప్రెస్ మీట్ లో అబద్దం చెప్పిండు. ఏపీ మంత్రి నిమ్మల గారేమో బనకచర్ల పై చర్చించాం అంటడు. పరిష్కారం కోసం కమిటీ వేసాం అంటడు" అని అన్నారు.

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
# మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





### స్థానిక సంస్థల్లో వికలాంగుల ప్రాతినిధ్యం కోసం
## సీఎం రేవంత్ రెడ్డి తో చర్చిస్తా...

ఖిల్లా ఘన్పూర్ మండల్ జులై 16 (మన సాక్షి గొంతు క ): స్థానిక సంస్థల్లో సంస్థల్లో వికలాంగుల ప్రాతినిధ్యం కోసం వికలాంగులకు ప్రస్తుతం జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లోనే ప్రాతినిధ్యం కల్పించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతూ తెలంగాణ సచివాలయంలో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో కమిటీ చైర్మన్ మంత్రి శ్రీధర్ బాబును స్థానిక సంస్థల్లో వికలాంగుల ప్రాతినిధ్య సాధన కమిటీ ప్రతినిధి బృందం కలిసి విజ్ఞప్తి చేసింది ప్రభుత్వంకు ఎలాంటి ఆర్థిక భారం లేకుండా రాష్ట్రంలో 25వేల మంది వికలాంగుల ప్రజాప్రతినిధులుగా అవకాశం దక్కుతుందని మంత్రి దృష్టికి తీసుకెళ్లింది సాధన కమిటీ చెప్పిన విషయాలను చాలా సానుకూలంగా విన్న మంత్రి ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి తో మాట్లాడుతానని హామీ ఇవ్వడం జరిగింది మంత్రి శ్రీధర్ బాబును కలిసిన ప్రతినిధి బృందంలో ప్రాతినిధ్య సాధన కమిటీ చైర్మన్ షఫీ అహ్మద్ ఖాన్ వైస్ చైర్మన్ దైనం పల్లి మల్లికార్జున్ రాష్ట్ర నాయకులు శబరి చావ్లా సలహా దారులు తుడుం రాజేందర్ మహేశ్వర్ నర్సింలు మన్నే పోచయ్య వెంకట్ సాయి శ్రీకాంత్ రెడ్డి తదితరులు ఉన్నారు.



## వచ్చే నెల 4,5 తేదీలలో ట్రైబల్ జర్నలిస్ట్ లకు శిక్షణ తరగతులు...

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక జులై 16 హైదరాబాద్.మాజీ పార్లమెంట్ సభ్యులు,ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ చీఫ్ అడ్వైజర్ అజ్మీర సీతారాం నాయక్ తో ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు బానోత్ వెంకట్ నాయక్ బుధవారం హైదరాబాద్ నాంపల్లి కార్యాలయం లో మీడియా అకాడమి చైర్మన్ , ఐ ఎన్ పి ఆర్ జాయింట్ డైరెక్టర్ డి.ఎస్ జగన్ తో కలిసి ట్రైబల్ జర్నలిస్ట్ లకు శిక్షణ తరగతులపై వినతిపత్రం అందజేయగా సానుకూలంగా స్పందించి ఆగష్టు 4,5 తేదీలలో శిక్షణ తరగతుల ఏర్పాటు కు స్పందించడం గొప్ప విషయామని అన్నారు.మొదటగా ట్రైబల్ జర్నలిస్ట్ లకు శిక్షణ తరగతులు పూర్తి అయ్యాకే మిగతా విడతలవారీగా రాష్ట్రంలో ఉన్న ట్రైబల్ జర్నలిస్టులు అందరికీ అందిస్తామని వారు తెలిపారు. అనంతరం వారికి శాలువా కప్పి బొకేలతో సన్మానం చేశారు,ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా ట్రైబల్ వర్కింగ్ అసోసియేషన్ నాయకులు శ్రీకాంత్ నాయక్, రాంపల్లి నరసింహ, కేదారి దుర్గయ్య, వెంకటేశ్వర్లు, సాలా అనిల్ తదితరులు పాల్గొన్నారు.



## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

మన సాక్షి గొంతుక న్యూస్//మధిర ప్రతినిధి మంద అశోక్ బోనకల్ మండలం గోవిందపురం(ఎల్) గ్రామానికి చెందిన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి మరియు ఆర్థిక శాఖ మాత్యులు మల్లు భట్టి విక్రమార్క సిఫారసు మేరకు సీఎం రిలీఫ్ ఫండ్ కింద లబ్ధిదారులకు మంజూరైన చెక్కులను కాంగ్రెస్పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు ఉమ్మినేని బాబు ఉపాధ్యక్షులు ధర్మపురి పుల్లయ్య ఉపకార్యదర్శి యేసుపోగు బాలకృష్ణ మరియు మండల నాయకులు కళ్యాణపు నాగేశ్వరావు తమ్మరపు బ్రాహ్మయ జిల్లా యువజన నాయకులు ఉమ్మినేని రమేష్ కలిసి చెక్కులను అందజేసినారు.చెక్కుల అందుకున్న వారు ఇరుగు వీరబాబు %ం/శీ% ఇరుగు నాగేష్ 60వేల రూపాయలు జెట్టెం వాని 27,500 వేల రూపాయలు పగడాల సక్కుబయమ్మ 25,500 రూపాయల చెక్కులను అందజేసినారు.ఈ సందర్భంగా ఉమ్మినేని బాబు మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పాటు అయినా తరువాత పేదవారికి ప్రభుత్వం నుంచి ఏదో విధంగా అయినా సహాయం అందుతూనే ఉంది. ఇందిరమ్మ ఇళ్ళు కావొచ్చు సన్నాబియ్యం కావ్వొచ్చు ఉచిత విద్యుత్ అవ్వొచ్చు ఇలా గెలిచినా రెండు సవంత్సరాలు కూడా కాకుండానే ఎన్నో అభివృద్ధి పనులు పూర్తి చేసిన ప్రభుత్వానికి డిప్యూటీ సీఎం మరియు ఆర్థిక,ప్రణాళిక శాఖ మంత్రి వర్యులు భట్టి విక్రమార్క మల్లుకు ధన్యవాదములు తెలియజేసారు మండల్ నాయకులు కళ్యాణపు నాగేశ్వరావు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ళ పట్టాలు, ఆడవాళ్ళకి ఉచిత బస్సులు, రైతుల రుణమాఫీ 9000కోట్లతో రైతు భరోసా చెప్పుకుంటూపోతే ఎన్నో ఉన్నాయి.మన ప్రజా ప్రభుత్వం ఏర్పడినక అలాగే ఈరోజు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు రావడం ఎంతో ఆనందంగా వుంది అని పేదప్రజల బంధావుడు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు ధన్యవాదములు తెలియజేశారు అలాగే చెక్కులను అందుకున్న లబ్ధిదారులు మల్లు భట్టి విక్రమార్కకు కృతజ్ఞతలు తెలియజేసినారు.ఈ కార్యక్రమంలో గ్రామనాయకులు,మంద తిరుమలరావు,కొమ్ము స్వామిదాసు,ఆధురి మనోజ్, గడ్డిపర్తి వెంకటేష్,యేసుపోగు సురేష్,జెట్టెం పుల్లయ్య,కన్నేపోగు బాబు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు అండగా భవిత కేంద్రాలు
## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



స్టేషన్ ఘన్పూర్, జూలై 16, (మన సాక్షి గొంతుక) : సమాజంలో మనోట్కస్థైర్యంతో ముందుకెళ్లాలనే యోచనతో దివ్యాంగులకు అండగా భవిత కేంద్రాలు శిక్షణ అందిస్తున్నాయని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అన్నారు. బుధవారం స్టేషన్ ఘన్పూర్ లోని జిల్లా పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల ప్రాంగణంలో ఉన్న భవిత కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. భవిత కేంద్రంలో ఉన్న వసతులను పరిశీలించి పిల్లల సామర్ధ్యలను తెలుసుకున్నారు. టాయిలెట్ నిర్మాణాన్ని పరిశీలించి కొన్నిమార్పులు చేయాలని ఆర్ అండ్ బి డిఈ సతీష్ కు తెలిపారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూజిల్లాలోని అన్ని భవిత కేంద్రాలలో మౌలిక వసతులను మెరుగుపరిచేందుకు నిధులను మంజూరు చేశామని అన్నారు. ప్రత్యేక అవసరాలున్న పిల్లల జీవితాలను మెరుగుపరచడంలో భవిత కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. దివ్యాంగ పిల్లలు సమాజంలో మరింత చురుగ్గా పాల్గొనేలా, స్వతంత్రంగా జీవించేలా దోహదపడతాయని అన్నారు. అన్ని భవిత కేంద్రాల్లో విద్యార్థుల నమోదును పెంచాలని ఎంఈఓ లకు ఆదేశాలు ఇచ్చారు. పిల్లలకు కొత్త ఆట వస్తువులను అలాగే కృత్యాధారిత అభ్యసన పుస్తకాలను మార్చిలో పంపిణీ చేశామని అన్నారు. త్వరలోనే డిజిటలైజేషన్ కి కూడా ప్లాన్ చేస్తున్నట్టుగా తెలిపారు. సాధారణ విద్యార్థులతో పాటు భవిత కేంద్రాలలో ఉండే పిల్లల విద్యకు కూడా అధిక ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ వెంటటేశ్వర్లు, ఎంపీడీవో ఉమాదేవి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, భవిత కేంద్ర ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ ఎమ్మెల్సీ నవీన్ రెడ్డితో అభయంగా ప్రజలు
### 34 మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు, ఎల్ఓసీలు పంపిణీ



షాద్నగర్, జూలై 16(మన సాక్షి గొంతుక)షాద్నగర్లోని తన కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి (%జ.వీ.=.ఫ్%) ద్వారా మంజూరైన చెక్కులు, ఎల్ఓసీలు లబ్ధిదారులకు అందజేశారు ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి. మంగళవారం జరిగిన ఈ కార్యక్రమంలో ఫరూక్నగర్, కేశంపేట, కొత్తూరు, నందిగామ, చౌదర్ గూడ, కడ్తాల, కుల్కచర్ల, చిన్నచింతకుంట, దామరగిద్ద, మరికల్, పెంట్లవెల్లి, చిన్నంబావి మండలాలకు చెందిన మొత్తం 34 మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు, ఎల్ఓసీలు పంపిణీ చేశారు. ఇందులో ముఖ్యంగా ఫరూక్నగర్ మండలానికి చెందిన చిత్తాపూర్ సుగుణ, చెన్నయ్య, ఉమంత్యాల సునీత, గడ్డం హరీష్, అలవాల పవన్ కుమార్, వన్నాడ నవ్య రాణి, తీగలపల్లి పవన్ కుమార్, గుడవారతి శ్యాంసుందర్, అనిమి పద్మమ్మలు, కేశంపేట మండలానికి చెందిన కాసారపు రంగయ్య, శ్రీనయ్య, భూపాల్ రెడ్డి, అంజమ్మ, చాపల జంగయ్య, రేణుక, కొత్తూరు మండలానికి చెందిన సభావాత్ కిషన్, ప్రవీణ్ కుమార్, రజిత తల్లోజు, నరసింహారెడ్డి, సురేందర్ రెడ్డి, మైలారం సింధు, నందిగామ మండలానికి చెందిన కట్న జ్ఞానేశ్వర్, మామిలపల్లి పెంటయ్య, చౌదర్ గూడ మండలానికి చెందిన పిట్ట అనిత, లింగమ్మ, జనార్దన్ రెడ్డి, కడ్తాల మండలానికి చెందిన బట్టు యశోద, కుల్కచర్ల మండలానికి చెందిన మల్లమ్మ, చిన్నచింతకుంట మండలానికి చెందిన పుష్పలత, దామరగిద్ద మండలానికి చెందిన బోయిని రాములు, మరికల్ మండలానికి చెందిన రామచంద్రయ్య లకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేయగా, పెంట్లవెల్లి మండలానికి చెందిన కర్ణకోట శ్రీనివాసులు, చిన్నంబావి గ్రామానికి చెందిన కుంభకారి నరేష్ లకు ఎల్ఓసీలు మంజూరయ్యాయి. ఈ సందర్భంగా మాట్లాడిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం ప్రజల ఆరోగ్య అవసరాలు తీర్చే లక్ష్యంతో పనిచేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు జడ్పిటిసి రామకృష్ణ, బాబురావు, శేఖర్ పంతులు, కాట్న రవీందర్, ప్రమోద్ పంతులు, యారం శేఖర్ రెడ్డి, నాగిళ్ల వెంకటేష్, యాదగిరి రావు, బాలరాజు గౌడ్, శ్రీశైలం యాదవ్, గోపాల్ గౌడ్, పిట్టా ప్రేమ్ కుమార్, అశోక్ రెడ్డి, శివరాజ్ గౌడ్, మధుసూదన్ రావు, అజయ్ నాయక్, సోలిపూర్ ఆంజనేయులు, రమేష్ యాదవ్, మున్నూరు నరేందర్, అనమోని నరసింహులు, ఆనంద్ యాదవ్, రెడ్యా నాయక్, నరేందర్ రెడ్డి, మహేష్, రాజు, నర్సింలు, ధర్మ, జంగిలి కుమార్, ఘనపూర్ నరసింలు, జంగయ్య, దినేష్ సాగర్, గుట్ట రాజు, అన్మరి రాజు, సుధీర్, మధు తదితరులు పాల్గొన్నారు. ఈ సహాయం అందుకున్న లబ్ధిదారులు ఎమ్మెల్సీకి కృతజ్ఞతలు తెలిపారు.



### ఇండియన్ ఎయిర్ లైన్స్ కాలనీలో
## బోనాల మహోత్సవం...

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక జులై 16 హైదరాబాద్ కంటోన్మెంట్ ఏడో వార్డు పరిధి లోని ఇండియన్ ఎయిర్ లైన్స్ కాలనీలో ఉన్న మైసమ్మ దేవాలయంలో అంగరంగ వైభవంగా బోనాల మహోత్సవం జరిగింది. ఏడవ పరిధిలోని ప్రజలు బోనాల పండుగను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. బుధవారం ఉదయం 5 గంటల నుండి ప్రత్యేక పూజలు ప్రారంభమయ్యాయి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి బోనాలతో అమ్మవారిని దర్శించుకున్నారు. మైసమ్మ అమ్మవారికి బోనాలు సమర్పించి ఒడి బియ్యం పోసి వేద పండితుల ఆశీర్వాదం పొందారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు పూజారి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మైసమ్మ అమ్మవారికి చాలా పవిత్రంగా భక్తిశ్రద్ధలతో బోనం సమర్పించడం జరుగుతుందని ఆయన అన్నారు. ముఖ్యంగా భక్తులకు ఇబ్బంది కలగకుండా కమిటీ సభ్యులు బోనాల ఏర్పాట్లను చాలా సమర్థవంతంగా నిర్వహించాలని పూజారి తెలియజేశారు. ఈ బోనాల మహోత్సవంలో ఇండియన్ ఎయిర్ లైన్స్ కాలనీ వాసులతో పాటు పక్క కాలనీల వాసులు పాల్గొన్నారు.




### గుండా గిరి మానుకో ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ పై మన్నె క్రిశాంక్ ఆగ్రహం...

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక జులై 16 హైదరాబాద్ మల్కాజ్ గిరి లో కాంగ్రెస్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ చేసిన హంగామకు సంబంధించి బిఆర్ఎస్ నేత మన్నే క్రిశాంక్ మండిపడ్డారు. బాధ్యతాయుతమైన ఎమ్మెల్యే పదవిలో ఉండి గూండాలతో హంగామా చేయడం ఏంటని మండిపడ్డారు. తొలిసారి చిన్న వయసులో ఎమ్మెల్యే అయిన రోహిత్ దాన్ని సద్వినియోగం చేసుకోవాల్సింది పోయి గుండాల ప్రవర్తించడం ఏంటని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. గుండాయిజం చేయాలనుకుంటే రాజకీయాల్లో రాణించలేరని ఆయనకు హితవు పలికారు. హైదరాబాదులో శాంతి భద్రతలకు హాని కలిగించకుండా బాధ్యతయుతముగా మెదిలి ప్రజలకు సేవ చేయాలని మైనంపల్లి రోహిత్ కు సూచించారు. ఎమ్మెల్యే పదవి అనేది ప్రజలు రోహిత్ కి ఇచ్చిన గుర్తింపు అని దాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందని ఇలా ప్రవర్తిస్తే ప్రజలు గుణపాఠం చెప్తారని మన్నె క్రిశాంక్ అన్నారు.

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
మన సాక్షి
గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
గురువారం 17
జులై 2025




## మల్లన్నపేట పాఠశాలలో
## ఉచిత దంత వైద్య పరీక్షలు

జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం 16 జులై మన సాక్షి గొంతుక: (గంగాధర మధుసూదన్)శీను నాయక్ డెంటల్ హాస్పిటల్ డాక్టర్ రాజు ఆధ్వర్యంలో,మల్లన్నపేట గ్రామంలోని ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఈ రోజు ఉచిత దంత వైద్య పరీక్షలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డాక్టర్ రాజు మాట్లాడుతూ, పిల్లలందరూ దంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, రోజుకు రెండు సార్లు బ్రష్ చేసుకోవాలని అలాగే అతిచల్లటి పదార్థాలను, అతివేడి పదార్థాలను అసలే తీసుకోరాదని తెలుపుతూ, విద్యార్థులందరికీ దంతాల సంరక్షణ పట్ల సంపూర్ణమైన అవగాహన కల్పించారు. వైద్య పరీక్షల అనంతరం విద్యార్థులందరికీ అవసరమైన మందులను, బ్రష్ %ు% పేస్టు లను ఉచితంగా అందించారు.ఈ కార్యక్రమ ఏర్పాటుకు సహకరించిన పాఠశాల ఉపాధ్యాయ బృందానికి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు యాళ్ళ అమర్ నాథ్ రెడ్డి, ఉపాధ్యాయులు కర్ణాకర్, రాజేశం,హరికృష్ణ,సత్య, రవీందర్,బాలచంద్రుడు, చంద్రశేఖర్,శరత్ చందర్, విజయ,ప్రకాష్,స్రవంతి, నందయ్య,రాజనరసయ్య, తదితరులు పాల్గొన్నారు.




## డిసిసి కార్యాలయంలో
## ముస్తాబాద్ అధ్యక్షులు ఏళ్ల బాల్రెడ్డి

ముస్తాబాద్ మన సాక్షి గొంతుక ప్రతినిధి ఏర్పుల రాజు
ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో డిసిసి కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ సంస్థాగత పునర్ నిర్మాణ సన్నాహక సమావేశంలో పాల్గొన్న ముస్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి

## జగద్గిరిగుట్ట లో అగ్నిప్రమాదం..



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక జులై 16 హైదరాబాద్ లో ఈమధ్య తరచూ ఏదో ఒక చోట అనునిత్యం అగ్ని ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. ఇటీవల పాశమైలారం సిగాచి పరిశ్రమలో భారీ అగ్నిప్రమాదం జరిగి 44 మంది చనిపోయిన సంగతి తెలిసిందే. ఆ సంగతి మరవకముందే బుధవారం రోజు జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలోని పాపిరెడ్డి నగర్ కాలనీలో అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. సూర్య ఎంటర్ ప్రైజెస్ ఆల్ చిప్స్ కంపెనీ గోదాంలో జులై 16న ఉదయం తెల్లవారుజామున మూడు గంటలకు మంటలు చెలరేగాయి. దట్టమైన పొగలకు కంపెనీ పక్కన ఉన్న ఇండ్ల చుట్టుముట్టు అలమకున్నాయి. స్థానికుల సమాచారంతో ఘటన స్థలానికి చేరుకున్న జగద్గిరిగుట్ట పోలీసులు ఫైర్ సిబ్బందికి సమాచారం అందించడంతో అప్రమత్తమైన ఫైర్ సిబ్బంది మంటలను ఆర్పేశారు. కంపెనీలో ఎవరు లేకపోవడంతో ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదని ఈ అగ్ని ప్రమాదానికి కారణాలు తెలియాల్సి ఉందని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు జగద్గిరిగుట్ట పోలీసులు తెలిపారు.



## శివలింగానికి జలాభిషేకం.

మన సాక్షి గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం.వర్షాలు కురవక చెరువుల్లో నీళ్లు లేక రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతుండడంతో మండల కేంద్రంలోని ప్రజలు బుధవారం బచ్చన్నపేట పట్టణంలోని చెన్నకేశవ ఆలయంలో గల శివలింగానికి జలాభిషేకం చేశారు అనంతరం వారు మాట్లాడుతూ వానదేవుడు కరుణించి సకాలంలో వర్షాలు కురిపించి పంట పొలాలు బాగా పండే విధంగా చూసి రైతుల కళ్ళల్లో ఆనందాన్ని నింపాలని ఆ శివలింగాన్ని మొక్కుకున్నట్లు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పుష్ప బాలకిషన్ గౌడ్, పిఏసిఎస్ చైర్మన్ పులిగిల్ల చందు, బచ్చన్నపేట గ్రామపంచాయతీ కార్యదర్శి అనిల్ రాజు, గ్రామస్తులు కొత్తపల్లి రాజయ్య, నర్ర మహేందర్ రెడ్డి, చిమ్ముల సుధాకర్ రెడ్డి, పిన్నర్ సురేందర్, నర్ర లక్ష్మారెడ్డి, కుమ్మరి సత్తయ్య, అట్లా అంజిరెడ్డి, గోలి బుచ్చిరాజు, కుమ్మరి శ్రీను, కూరెళ్ళ వెంకట్రెడ్డి, ఎండి గౌస్, సిమ్ముల రామచందర్ రెడ్డి, అట్ల సుధాకర్ రెడ్డి, మహిళలు గోలి మహేశ్వరి, కంటే మంజవ్వ, కుమ్మరి పద్మ, చిమ్ముల సరిత, మంచాల కవిత, కోన అమరేశ్వరి, పాతూరి మంజుల, అట్ల విజయ, తదితరులు పాల్గొన్నారు...

# మీడియా మౌనం కోలుకునేనా?

### షాద్‌నగర్‌లో జర్నలిస్ట్ కేపీ వాహనంపై దాడి ఫెడరేషన్ ఆగ్రహం

### నిందితులను తక్షణమే అరెస్ట్ చేయాలని టిడబ్ల్యూజేఎఫ్ నేతల డిమాండ్



షాద్‌నగర్, జూలై 17 (మన సాక్షి గొంతుక):పత్రికా రంగానికి సేవలందిస్తున్న షాద్‌నగర్ సీనియర్ జర్నలిస్టు ఎండి ఖాజాపాషా కేపీ వాహనంపై జరిగిన దాడిపై తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ రంగారెడ్డి జిల్లా నాయకులు తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. బుధవారం రైతు కాలనీలోని కేపీ నివాసాన్ని జిల్లా నాయకులు రఘుపతి (వార్త), గణేష్ (సూర్య), సైదులు (నవతెలంగాణ) కలిసి, స్థానిక జర్నలిస్టులతో కలిసి సంఘటన స్థలాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ %-% "మీడియా స్వేచ్ఛను అణచివేయాలన్న దురుద్దేశంతో జర్నలిస్టులపై దాడులు పెరుగుతున్నాయి. ఇవి ప్రస్తుత కాలానికి ఏ మాత్రం సరిపోవు. నిందితులను వెంటనే అరెస్టు చేసి కఠిన చర్యలు తీసుకోవాలి" అని స్పష్టం చేశారు. సీఐతో ఫోన్లో మాట్లాడిన జిల్లా నాయకులుజిల్లా టిడబ్ల్యూజేఎఫ్ ప్రతినిధులు షాద్‌నగర్ సీఐ విజయ్ కుమార్ తో ఫోన్‌లో మాట్లాడి %-% నిందితులపై వెంటనే కేసు నమోదు చేసి, శీఘ్రు చర్యలు తీసుకోవాలని కోరారు. ఘటనపై స్పందించిన సీఐ "తదుపరి విచారణ కొనసాగుతోంది, త్వరలోనే నిందితులను పట్టుకుంటాం" అని తెలిపారు. కలం సాక్షిగా న్యాయం కోరుతున్న మీడియాపత్రికా రంగంలో నిజాయితీగా సేవలందిస్తున్న కేపీ వంటి సీనియర్ జర్నలిస్టుపై జరిగిన ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని, యూనియన్ స్థాయిలో పూర్తి మద్దతు ఉంటుందని జిల్లా నేతలు తెలిపారు. "ఇది కేవలం వ్యక్తిగతమైన విషయం కాదు%ొ% మీడియా స్వేచ్ఛపై దాడిగా మేము చూస్తున్నాం" అని పేర్కొన్నారు.ఈ సందర్భంగా జర్నలిస్టులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. లక్కాకుల రమేష్ కుమార్, నరసింహారెడ్డి, నరేష్, రాకేష్, సాయినాథ్ రెడ్డి, బైరమొని మహేష్, బూర్గుల రమేష్, కృష్ణ, జగన్, భాస్కర్, రవి తేజ, నరేందర్ తదితరులు సంఘీభావం తెలిపారు. నిందితులపై చర్య తీసుకోవాలి %-% స్థానిక నాయకులుజర్నలిస్టు కేపీ వాహనంపై దాడికి పాల్పడినవారిని వెంటనే అరెస్ట్ చేయాలని షాద్‌నగర్ సీనియర్ నాయకులు నాగిళ్ల గోపాల్ గుప్తా, పటోళ్ల వెంకటేశ్వర రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం కేపీని కలిసి సంఘీభావం తెలిపారు. "ఇలాంటి ఘటనలు సభ్య సమాజానికి మచ్చతలిపేలా మారుతున్నాయి. ప్రభుత్వం, పోలీసులు కఠినంగా స్పందించకపోతే, మేం పెద్ద ఎత్తున ఆందోళన చేపడతాం" అని హెచ్చరించారు.

# ప్రజల ఆకాంక్షలకు నీరూరించిన సిద్ధార్థ రెడ్డి

### రూ.1 లక్ష సొంత నిధులతో బోరు వేసి సేవాభావాన్ని చాటిన కాంగ్రెస్ సీనియర్ నేత

### నీటి కొరతతో అల్లాడిన కాలనీవాసులకు ఊరట కల్పించిన మానవతావాది



కొత్తూరు, జూలై 17 (మన సాక్షి గొంతుక)పెంజర్ల గ్రామ అభివృద్ధికి తమ వంతు తోడ్పాటు అందించడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మామిడి సిద్ధార్థ రెడ్డి ముందుకు వచ్చాడు. గ్రామంలో నెలకొన్న తాగునీటి సమస్యను ఎదుర్కొంటున్న కాలనీవాసుల విజ్ఞప్తికి స్పందించిన ఆయన, ఏ యవతగా ప్రభుత్వం వైపు చూస్తూ కూర్చోకుండా, తానే రూ.1 లక్ష తన సొంత నిధులతో బోరు వేయించడమే కాకుండా, నీటి సమస్యకు పరిష్కారం అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ ప్రజల కష్టాలు నన్ను కదిలించాయి. నా వంతుగా చేయగలిగినంత సహాయం ఇస్తాను. అభివృద్ధి అనే పదం కేవలం నినాదంగా కాక, చర్యల రూపంలో నెరవేరాలి," అని పేర్కొన్నారు.బోరు ద్వారా మంచి నీరు రావడంతో కాలనీవాసుల్లో ఆనందం వ్యక్తమైంది. "ఇంత వేగంగా స్పందించి మాకు నీటి సమస్య నుంచి విముక్తి కలిగించిన సిద్ధార్థ రెడ్డి సహాయం మరిచిపోలేం," అంటూ గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పలు కుటుంబాల ప్రజలు పాల్గొని ఆయనను పూలమాలలతో సత్కరించారు. గ్రామస్థుల అభిమానం చూస్తే, మామిడి సిద్ధార్థ రెడ్డి నిశ్శబ్దంగా చేసిన సేవలకు ఎంతగానో ప్రతిఫలం లభించినట్లు స్పష్టమవుతోంది.



# ప్రొఫెసర్ ప్రభంజన్ యాదవ్ మృతి
# పట్ల జనగామ కవులు కళాకారుల సంతాపం



మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:తెలంగాణ ఉద్యమకారులు,బీసీ పోరాట యోధులు,కవి రచయిత ప్రొఫెసర్ ప్రభంజన్ యాదవ్ బుధవారం ఉదయం అనారోగ్యంతో హైదరాబాదులో వారు మరణించారు.వారి మృతిపట్ల జనగామ జిల్లా కవులు కళాకారులు సంయుక్తంగా బుధవారం సంతాపం ప్రకటించారు.జనగామ జిల్లా పాలకుర్తి,గూడూర్ గ్రామానికి చెందినవారు.ఆధిపత్య పెట్టందారీ విధానంపై అలుపెరుగని పోరాటం చేస్తూ వచ్చిన ప్రభంజన్ యాదవ్ జ్యోతిరావు పూలే,సావిత్రిబాయి పూలే ,బాబా సాహెబ్ అంబేద్కర్ మహనీయుల సిద్ధాంతం కోసం పోరాడారు.అన్ని రంగాల్లో మహిళలకు సమానమైన వాటా కోసం చివరి శ్వాస వరకు ఒక సామాజిక కార్యకర్తగా ఉద్యమం చేసిన ధైర్య దీశాలి,బహుజన మేధావి,తత్వవేత్త, అంతకుమించి గొప్ప మానవతవాది.ఈనాడు పేపర్ లో ఎడిటర్ గా ప్రారంభమైన తన జీవిత ప్రస్థానం,అనేక పత్రికల్లో ఎడిటర్ గా,చీఫ్ ఎడిటర్ గా పని చేస్తూనే ఇండియన్ ఇన్ఫర్మేషన్ సర్వీస్ ఆఫీసర్ గా,ప్రొఫెసర్ గా సేవలందించారు.ఎక్కడ రాజీ పడకుండా బహుజన హక్కుల సాధన కోసం బీసీల రాజ్యాధికారం కోసం సామాజిక తెలంగాణ సాధన సమితి, మండల్ మహోద్యమం,తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత మండల్ టి.వి, తెలంగాణలో ప్రత్యామ్నాయ రాజకీయ పార్టీ అనివార్యం,ఈ మధ్యకాలంలో మహనీయుల జాతర ఇలా అనేక వేదికల ద్వారా బహుజన సమాజ మార్పు కోసం, బీసీల రాజ్యాధికారం కోసం అనునిత్యం తన ఉపన్యాసాల ద్వారా,జానపద బాణీలో పాటల ద్వారా,కథలు,కవిత్వరచనలు,కరపత్రాల,పుస్తకాల,సామాజిక వేదికల ద్వారా,టీవీ ఇంటర్వ్యూల ద్వారా సమాజాన్ని అనునిత్యము చైతన్యం చేసిన గొప్ప వ్యక్తి.అమోఘమైన మేధస్సు,ఆంగ్లం,తెలుగు భాష పై వీరికి ఉన్న పట్టుతో వీరు రాసిన వ్యాసాల,రచనల ద్వారా అనేక మందికి అనేక రంగాల్లో ఉన్నతమైన స్థాయిలో అవకాశాలు రావడం జరిగింది.ప్రస్తుతం రాష్ట్రంలో బీసీల రాజ్యాధికార ఆకాంక్ష ఉద్యమం బలపడడానికి వీరు చేసిన కృషి అనిర్వచనీయం.ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో బీసీ ఉద్యమం రాజ్యాధికార సాధన కోసం ఉవ్వెత్తున ఎగిసిపడుతున్న ఈ తరుణంలో ఇలాంటి బీసీ రాజకీయ ఉద్యమ మేధావిని కోల్పోవడం తెలంగాణ, బీసీ సమాజానికి తీరని లోటు అని జనగామ కవులు కళాకారుల అభిప్రాయపడ్డారు.తన భౌతిక కాయాన్ని ప్రభుత్వ మెడికల్ కాలేజీకి రాసిచ్చిన గొప్ప త్యాగశీలి, బహుజన సేవారత్న ప్రొఫెసర్ ప్రభంజన్ యాదవ్ ఆశయాలను కొనసాగిస్తాం అని, వారి మృతి పట్ల తీవ్ర సంతాపాన్ని దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు.సంతాపాన్ని ప్రకటించిన వారిలో పెట్లోజు సోమేశ్వరాచారి,జి.కృష్ణ,అయిలా సోమనరసింహచారి,పానుగంటి రామమూర్తి,కోడం కుమారస్వామి,నక్క సురేష్,గడ్డం మనోజ్ కుమార్,లగిశెట్టి ప్రభాకర్,పొట్టబత్తిని భాస్కర్,నిమ్మ జైపాల్ రెడ్డి డాక్టర్ వేముల సదానందం, తాళ్లపల్లి లక్ష్మణ్ గౌడ్,చిలుమోజు సాయికిరణ్,రంగరాజు ప్రసాద్,కె. జగదీశ్వరి,కొట్టె శ్రీలత,బుదారపు లావణ్య తదితరులు ఉన్నారు.

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
# మన సాక్షి
గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



## తుక్కుగూడలో ఎగ్జిక్యూటివ్ మీటింగ్ కార్యక్రమంలో
# పాల్గొన్న జ్యోతి బీమ్ భారత్



మన సాక్షి గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ మహేశ్వరం మండలం తుక్కుగూడ మున్సిపాలిటీ లోని మహేశ్వరం నియోజకవర్గం ఇన్చార్జి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి పార్టీ కార్యాలయం వద్ద రంగారెడ్డి జిల్లా మహిళా అధ్యక్షురాలు జ్యోతి బీమ్ భారతి ఆదేశాల మేరకు మహేశ్వరం నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు కందుల సమత ప్రకాష్ ఆధ్వర్యంలో నియోజకవర్గ ఎగ్జిక్యూటివ్ మీటింగ్ మరియు మైంది ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా మహేశ్వరం నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు సమత ప్రకాష్ మాట్లాడుతూ... వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో మహిళలు కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేయాలని తెలియజేశారు మహిళా విభాగ కమిటీలు పార్టీ యొక్క నియమాలు చర్చించడం జరిగింది అలాగే ఆషాడం గోరింటాకు సెలబ్రేషన్స్ నిర్వహించడం జరిగింది గత 18 నెలల నుండి చేస్తున్నటువంటి ప్రభుత్వ పథకాలను.. ప్రజల వద్దకు చేర్చాలని సమత ప్రకాష్ తెలియజేశారు.. ముఖ్యంగా.. అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకి ఉచితంగా ఆర్టీసీ బస్సు. పేదోడి సొంతింటి కల నిజం చేయడం ఇందిరాజమ్మ రాజ్యంలో.. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు ని మరియు 500 రూపాయలకే గ్యాస్ అందజేయడం అధికారంలోకి వచ్చిన వెంటనే ఎంతోమందికి ప్రభుత్వ ఉద్యోగాలు అందజేయడం ముఖ్యంగా పేదోడికి సన్న బియ్యం దేశంలోనే మొట్టమొదటిగా తెలంగాణ రాష్ట్రంలోనే ఇవ్వడం జరిగిందని తెలియజేశారు.. ఈ యొక్క కార్యక్రమంలో.. మాజీ జిల్లా చైర్మన్ అనిత రెడ్డి రంగారెడ్డి జిల్లా ఇన్చార్జి లక్ష్మమ్మ రంగారెడ్డి జిల్లా వైస్ ప్రెసిడెంట్ కమలమ్మ బ్లాక్ అధ్యక్షురాలు పద్మారెడ్డి జనరల్ సెక్రటరీ సుగుణ రెడ్డి బడంగ్పేట్ మున్సిపల్ ప్రెసిడెంట్ అమృత నాయుడు జల్పల్లి మున్సిపల్ ప్రెసిడెంట్ నజీమ్ సుల్తాన్ కందుకూర్ మండల్ ప్రెసిడెంట్ కవిత మీర్పేట్ మున్సిపల్ ప్రెసిడెంట్ పద్మశ్రీ భారతమ్మ ప్రభావతి సరూర్నగర్ ప్రెసిడెంట్ అరుణ మహిళలు తదితరులు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్నారు

# పార్కు స్థలాల రక్షణకు బీజేపీ రిలే నిరాహార దీక్ష




మన సాక్షిగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పార్కుల కోసం కేటాయించిన ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం అవుతున్నందున,వాటిని పరిరక్షించాలన్న డిమాండ్‌తో బీజేపీ నేతలు రిలే నిరాహార దీక్ష చేపట్టారు.కార్పొరేషన్ కార్యాలయం ఎదుట బీజేపీ అధ్యక్షులు రాళ్లగూడెం రామకృష్ణారెడ్డి,రామిడి వీరకర్ణ రెడ్డి ఆధ్వర్యంలో దీక్ష ప్రారంభమైంది.ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు,నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ అందెల శ్రీరాములు,మాజీ జిల్లా అధ్యక్షుడు బొక్క నరసింహారెడ్డి పాల్గొని సంఘీభావం తెలిపారు.పార్కు స్థలాలను మాయంచేస్తూ కాంగ్రెస్,బీఆర్ఎస్ నేతలు చేతులు కలిపారని ఆరోపించారు.వందల గజాల భూములు కబ్జాలో పడిపోయిన విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లినా చర్యలు తీసుకోలేదని విమర్శించారు.కబ్జాదారులపై చర్యలు తీసుకుని భూములు తిరిగి కార్పొరేషన్ ఆధీనంలోకి తీసుకోకపోతే ఉద్యమాన్ని ముమ్మరం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పాపయ్య గౌడ్,కొలన్ శంకర్ రెడ్డి,మిద్దె సుదర్శన్ రెడ్డి,దేవేందర్ రెడ్డి,తర్రె మల్లేష్ యాదవ్,చెరుకుపల్లి వెంకట్ రెడ్డి,నడి కుడ యాదగిరి,ఏనుగు ప్రభాకర్ రెడ్డి, మద్ది రాజశేఖర్ రెడ్డి,తోట శ్రీధర్ రెడ్డి,దడిగ శంకర్,నిమ్మల సునీత,శ్రీకాంత్ గౌడ్,గడ్డం లక్ష్మారెడ్డి,ఏనుగు రామిరెడ్డి,పేతుల పుల్లారెడ్డి,నవారు శ్రీనివాస్ రెడ్డి,పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,రేసు నరసింహారెడ్డి,పాలు బాయ్ లక్ష్మణ్,నిమ్మల రవికాంత్ గౌడ్, శశివర్ధన్ రెడ్డి, సైదులు,రాంబాబు గౌడ్,లాలా సందీప్,రవి గౌడ్,కుంటి భాస్కర్,మంత్రి మహేష్,సాయి సంతోష్,కొండల్ యాదవ్ తదితర బీజేపీ, బీజేవైఎం నేతలు పాల్గొన్నారు

## మహిళలు సంక్షేమ పథకాలను
## సద్వినియోగం చేసుకోవాలి



మన సాక్షిగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్)రంగారెడ్డి జిల్లా:మహిళా సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ రాష్ట్రం దేశానికి ఆదర్శంగా నిలుస్తోందని రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ కప్పాటి పాండురంగా రెడ్డి తెలిపారు. బుధవారం లేఖల సమావేశంలో తెలియజేశారు.తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల అభివృద్ధికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని,మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత బస్సు ప్రయాణం,500కే గ్యాస్ సిలిండర్,200 యూనిట్ల ఉచిత విద్యుత్,ఇందిరమ్మ ఇల్లు,పెట్రోల్ పంపుల కేటాయింపుతో పాటు మహిళా సంఘాల బలోపేతానికి అనేక పథకాలు అమలు చేస్తోందన్నారు.మహిళా సంఘాలు తీసుకున్న రుణాలకు వడ్డీ చెల్లించేందుకు ప్రభుత్వం రూ.344 కోట్లు సెర్ప్‌కి విడుదల చేసిన విషయాన్ని పేర్కొన్నారు.ఇందులో గ్రామీణ సంఘాలకు రూ.300 కోట్లు,పట్టణ సంఘాలకు రూ.44 కోట్లు ఇవ్వనున్నట్లు తెలిపారు.శనివారం వరకు చెక్కుల పంపిణీ కొనసాగుతుందని చెప్పారు.అదే విధంగా ప్రమాద బీమా,రుణ బీమా చెక్కులు పంపిణీ చేయనున్నట్లు చెప్పారు.ఇప్పటి వరకు రాష్ట్రవ్యాప్తంగా 385 మంది మహిళా సంఘాల సభ్యుల కుటుంబాలకు ప్రమాద బీమా,2,502 కుటుంబాలకు రుణ బీమా పరిహారం అందించారని పేర్కొన్నారు.

## రోడ్ విస్తరణ బాధితులకు న్యాయం జరగాలి:
## కార్పొరేటర్ ఆకుల శ్రీవాణి

మన సాక్షిగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం సరూర్ నగర్ లో.. సరూర్నగర్ కార్పొరేటర్ ఆకుల శ్రీవాణి మాట్లాడుతూ. మాస్టర్ ప్లాన్‌లో భాగంగా చేపట్టిన 100 అడుగుల రోడ్ విస్తరణలో ఇళ్లు కోల్పోయిన బాధితులను సరూర్ నగర్ కార్పొరేటర్ ఆకుల శ్రీవాణి స్వయంగా కలిశారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ:-బాధితులకు



తగిన న్యాయం జరగాలని, టి డి ఆర్ (ట్రాన్స్‌ఫరల్ డెవలప్మెంట్ రైట్స్) కు బదులుగా ప్రభుత్వం నిర్ణయించిన విలువకు మూడు రెట్లు నగదు నష్టపరిహారం చెల్లించాలని కోరారు.అలాగే,పూర్తిగా స్థలం కోల్పోయిన వారికి వేరే ప్రాంతంలో స్థలం కేటాయించాలనే డిమాండ్‌ను ప్రభుత్వానికి సూచించారు.ప్రజల సమస్యల పరిష్కారానికి అండగా ఉంటానని,న్యాయం జరిగే వరకు బాధితుల వెంబడి నిలుస్తానని ఆకుల శ్రీవాణి ధైర్యం చెప్పారు.



## ఇందిరా గాంధీ స్ఫూర్తితో మహిళలు ఆర్థికంగా ఎదగడమే లక్ష్యంగా కాంగ్రెస్ కృషి...రేవూరి..

మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక జులై 16 హైదరాబాద్ బుధవారం హంటర్ రోడ్ లోని డి కన్వెన్షన్ హాల్ లో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన అధినేత్రి మహిళా నాయకత్వ కార్యక్రమ శిబిర కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం యూత్ కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళా సంక్షేమానికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పెద్దపీట వేస్తుంది అని అన్నారు. దేశ జనాభాలో సగం మంది మహిళలు ఉన్నారని, మహిళలను వ్యాపార, రాజకీయ రంగంలో మహిళలు వెనుకబడి ఉన్నారని అన్నారు. మహిళలను అన్ని రంగాలలో ముందుకు తీసుకుపోవాలనే ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో మహిళలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు.నాడు ఇందిరా గాంధీ మహిళా శక్తి అంటే ఏమిటో చూపించారని, మహిళలకు అవకాశం వస్తే ఏ విధంగా ముందుకు వెళ్లగలరో ఇందిరాగాంధీ స్ఫూర్తి తీసుకోవాలన్నారు. .ప్రతి ఇంటికి స్వయం ఉపాధి కల్పించాలని ఉద్దేశంతో డైరీ, స్కిల్ డెవలప్మెంట్ ను పరకాల నియోజకవర్గం లో ఏర్పాటు చేయబోతున్నామన్నారు.మహిళలు అంతర్జాతీయ స్థాయిలో శిక్షణ ఇప్పిస్తున్నామని,ఇందిరమ్మ ప్రభుత్వంలో మహిళలను ఆర్థికంగా ఎదిగేలా కృషి చేస్తున్నామన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో మహిళలకు అన్యాయం చేసిన, కాంగ్రెస్ ప్రభుత్వంలో పావుల వడ్డీ, అభయ హస్తం రుణాలు ఇస్తున్నామన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోటి మంది మహిళలను ఆర్థికంగా ఎదిగేలా కృషి చేస్తున్నారన్నారు.ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్ ప్రయాణం, ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ లు,సోలార్ పవర్ ప్లాంట్స్, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, తదితర సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని ఆయన అన్నారు.



## తెలంగాణలో వైఎస్ఆర్సిపి ని
# బలోపేతం చేస్తాం

మన సాక్షి గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం. జనగామ ఏ2009 సెప్టెంబర్ 2 వైయస్సార్ లేదు అనే వార్త ప్రతి వైయస్సార్ అభిమానులకు జీర్ణించుకోలేని పరిస్థితి అప్పటినుంచి నేను బొడ్డు ప్రవీణ్, జగనన్నకు ఒక సైనికుడిగా ఒక అభిమానిగా నా ప్రయాణం 2010 ప్రతాప్ రెడ్డి రాష్ట్ర యువజన నాయకుడు ఉమ్మడి తెలంగాణ ఆంధ్ర యువజన నాయకుడి సమక్షంలో 200 బైకు ర్యాలీ సుమారు 30 కిలోమీటర్లు బైకు రాలితో వెళ్లి వైఎస్ఆర్సిపిలో చేరాను అని అప్పటినుంచి వైయస్సార్ అంటే భక్తి జగనన్న అంటే వీరాభిమానం అప్పటి నుంచి ఎన్నో ఇబ్బందులు పోలీస్ కేసులు అవమానాలు భరిస్తూ ఏ రోజైనా జగనన్న నన్ను గుర్తిస్తాడని అనేక సేవా కార్యక్రమాలు, వైయస్సార్ వర్ధంతి జయంతి ఘనంగా నిర్వహించడం జరిగిందని జగనన్న పుట్టినరోజు వేడుకలు ఘనంగా జగనన్న పెళ్లిరోజు సందర్భంగా ఎంతోమందికి అన్నదాన కార్యక్రమం, వృద్ధులకు అనాధలకు పండ్లు ఇతర సామాగ్రి పంపిణీ చేయడం, ఇలాంటి కార్యక్రమాలు వారి యొక్క కుటుంబం పై ఉన్న అభిమానంతో నిర్వహించామని, జనగామ నుండి వైయస్సార్ ఘాట్ వరకు సైకిల్ యాత్ర పాదయాత్ర నిర్వహించామని, తెలంగాణలో పార్టీ లేదని కొంతమంది ఎగతాళి చేసిన సేవా కార్యక్రమాలునిర్వహిస్తున్నామని, జగన్ అన్న ఆశీస్సులతో జనగాం నియోజవర్గం లలోని జడ్పిటిసి ఎస్సీ రిజర్వేషన్ ఎక్కడ వచ్చిన పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్నానని,వైయస్సార్ కుటుంబ సభ్యుల అభిమానులు అందరి సపోర్టుతో జడ్పిటిసి ఎన్నికల్లో గెలిచి వైయస్సార్ కుఅంకితం చేస్తామని ప్రజల ఆశీస్సులు దేవిని ఆశీస్సులు వైఎస్ఆర్ ఆశీస్సులు ఉండాలని జనగాం జిల్లా ప్రజలుతనకు మద్దతు ఇవ్వాలని కోరారు..




## తెరాటి గూడెం గ్రామానికి
## నూతనంగా బస్సు సర్వీసు

మన సాక్షి గొంతుక ప్రతినిధి గుర్రంపోడు:ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు కన్నెబోయిన సత్తయ్య యాదవ్నల్గొండ జిల్లా గుర్రంపోడ్ మండలంలోని తెరాటి గూడెం గ్రామానికి నూతనంగా బస్సు సౌకర్యం కల్పించారు.బుధవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు కన్నెబోయిన సత్తయ్య గ్రామస్తులతో కలిసి బస్సుని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామస్తుల సౌకర్యార్థం అడిగిన వెంటనే మాజీ మంత్రివర్యులు జానారెడ్డి,ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి చొరవ తీసుకొని దేవరకొండ డిపో మేనేజర్ తో మాట్లాడి మా గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించారని,వారికి గ్రామ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారు.తెరాటి గూడెం గ్రామ ప్రజలు ఎప్పటికి ఎమ్మెల్యే జైవీర్ రెడ్డికి రుణపడి ఉంటారని ఆయన అన్నారు. ప్రతి రోజు దేవరకొండ నుండి అంగడిపేట,తెరాటిగూడెం, చేపూర్ గ్రామాల మీదుగా గుర్రంపోడ్ కి బస్సు సౌకర్యం ఉంటుందని,మహిళలు మహాలక్ష్మి పథకం ద్వారా ఉచితంగా బస్సులో ప్రయాణించ వచ్చని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఇన్సూరెన్స్ ద్వారా కుటుంబ భద్రత.



మనసాక్షి గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం ఆకన్ పల్లి గ్రామంలో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ దుబ్బచర్ల శాఖ ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన సదస్సు నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆర్.బి.ఐ ఏజీఎం రెహమాన్ హాజరై,ప్రజలకు వివిధ ప్రభుత్వ బీమా పథకాలపై అవగాహన కలిగించారు.ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన ( పి.ఎం.ఎస్.బి.వై) ద్వారా రూ.20 చెల్లించి ప్రమాదవశాత్తు మరణమైతే రూ.2 లక్షల బీమా లభిస్తుందని, ప్రధానమంత్రి జీవన జ్యోతి బీమా యోజన (పి.ఎం.జె. జె.బి.వై) ద్వారా రూ.436 చెల్లించి సహజ మరణానికి రూ.2 లక్షల బీమా ప్రయోజనం లభిస్తుందని తెలిపారు.అదేవిధంగా పర్సనల్ యాక్సిడెంట్ ఇన్సూరెన్స్,అటల్ పెన్షన్ యోజనల ద్వారా లభించే ప్రయోజనాలను వివరించారు.ఒకసారి బీమా చేసిన తరువాత ప్రతి సంవత్సరం ఖాతాలో సమర్పణ డబ్బులు ఉండేలా జాగ్రత్త తీసుకోవాలని సూచించారు.బ్యాంకు ఖాతాలు లేని వారు వెంటనే ఖాతాలు తెరచుకొని బీమా చేయించుకోవాలని హితవు పలికారు.అనుమానాస్పద ఫోన్ కాల్స్, ఓటిపి అడిగే వ్యక్తులను నమ్మరాదని,బ్యాంకు మేనేజర్లు ఎప్పుడూ వ్యక్తిగత సమాచారం ఫోన్‌లో అడగరని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ఎల్.డి.ఎం సుశీల్,తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఆర్ ఎం రామారావు,మేనేజర్ సురేష్,ఫీల్డ్ ఆఫీసర్ దశరథ్ నాయక్,సీసీ రాజబాబు,వివో-ఏ సునీత,వివో అధ్యక్షురాలు బి. బాలమణి, వీఐడీఎస్-ఎఫ్ ఎల్ కౌన్సిలర్లు మరియు మహిళా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
# మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
గురువారం 17 జులై 2025

## బీసీలపై మాట్లాడే నైతిక విలువ బి.ఆర్.ఎస్ కు లేదు...బుర్ర దేవేందర్ గౌడ్...



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక జులై 16 హైదరాబాద్ బీసీలపై మాట్లాడే నైతిక విలువ బి ఆర్ ఎస్ నాయకులకు లేదని నడికూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బుర్ర దేవేందర్ గౌడ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.బి ఆర్ ఎస్ బీసీలకు ఏం చేసిందో చెప్పిన తర్వాత బిసి వర్గంపై మాట్లాడాలని, కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు చేస్తున్న 42 శాతం రిజర్వేషన్ తో పాటు, ప్రభుత్వంలో వారికి న్యాయబద్ధమైన పదవులను కాంగ్రెస్ ప్రభుత్వం అందించడం వారికి మింగుడు పడటం లేదని, బీసీలపై బి.ఆర్.ఎస్ మొసలి కన్నీరు కార్చడం మానుకోవాలని సూచించారు.గత ఎన్నికల్లో అత్యధికంగా ఉన్న బీసీలు మీకు ఇచ్చిన తీర్పు సరిపోవటం లేదా అని ప్రశ్నించారు.తెలంగాణలోని బీసీల పట్ల మాట్లాడే హక్కు, టీఆర్ఎస్ ను బి ఆర్ ఎస్ గా మార్చిన అప్పుడే కోల్పోయారని పేర్కొన్నారు.మొదటి నుంచి కాంగ్రెస్ పార్టీ ఎంతో మంది వివిధ రకాల శాఖల ల్లో పదవులు ఇచ్చిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అది మరిచి,కొంత మంది మతిస్థిమితం పోయిన వారి లాగా మాట్లాడడం సిగ్గుచేటని పేర్కొన్నారు.ఇకనైనా, ప్రభుత్వానికి సూచనలు ఇస్తూ, తెలంగాణ అభివృద్ధిలో పాలుపంచుకోవాలని ఆయన సూచించారు.



## మహేశ్వరం మండల బిజెపి సన్నాహక సమావేశం:

### గెలుపే లక్ష్యంగా పనిచేయాలని సూచించిన అందెల శ్రీరాములు

మనసాక్షి గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల్ బిజెపి అధ్యక్షుడు యదీష్ ఆధ్వర్యంలో స్థానిక సంస్థల ఎన్నికల దృష్ట్యా నిర్వహించినటువంటి సన్నాహక సమావేశానికి ముఖ్య అతిథులుగా నూతనంగా ఎన్నికైనటువంటి రంగారెడ్డి రూరల్ జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల బిజెపి కన్వీనర్,మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములు హాజరై స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని మండల మాజీ ప్రజా ప్రతినిధులకు,మండల నాయకులకు దిశా నిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి రూరల్ జిల్లా మాజీ అధ్యక్షులు బొక్క నరసింహారెడ్డి,జాతీయ కిసాన్ మోర్చా సభ్యులు పాపయ్య గౌడ్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కడారి జంగయ్య యాదవ్,చేవెళ్ల పార్లమెంట్ కో కన్వీనర్ అనంతయ్య గౌడ్,జిల్లా ప్రధాన కార్యదర్శి మిద్దె సుదర్శన్ రెడ్డి,అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి,మాజీ మండల అధ్యక్షులు మాధవచారి,మాజీ ఎంపీపీ కుండే వెంకటేష్,మాజీ ప్రజా ప్రతినిధులు, బిజెపి మరియు బీజేవైఎం నాయకులు పాల్గొన్నారు.

## మైసమ్మ జాతర స్థలాలను పరిశీలించిన మందమర్రి సీఐ శశిదర్ రెడ్డి



మన సాక్షి గొంతుక ప్రతినిధి: రామకృష్ణాపూర్, జూలై 16.ఈ నెల 20 ఆదివారం బొక్కలగుట్ట గాంధారి మైసమ్మ దేవాలయం లో జరిగే బోనాల జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అమ్మవారిని దర్శనం చేసుకునేలా,జాతరకు వాహనాలలో వచ్చే భక్తులు వారి వాహనాలను నిర్దేశించిన ప్రదేశాలలో నిలిపే పార్కింగ్ ఏరియాలను మందమర్రి సిఐ శశిధర్ రెడ్డి పరిశీలించి స్థానిక ఎస్సై రాజశేఖర్ కు తగు సూచనలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో క్యాతన్ పల్లి మున్సిపాలిటి కమిషనర్ రాజు, హెడ్ కానిస్టేబుళ్లు సత్తయ్య, జంగు, ఓంకార్, అఖిల్, ఆలయ నిర్వహణధికారి, ఆలయ ప్రధాన కమిటీ సభ్యులు సత్తయ్య, సమ్మయ్య పాల్గొన్నారు.

## కొల్హాపూర్ మహాలక్ష్మి అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే



మనసాక్షి గొంతుక గద్వాల్ జిల్లా ప్రతినిధి జులై 16 విజయ భాస్కర్మహారాష్ట్ర రాష్ట్రంలోని శక్తిపీఠం అయినా కొల్హాపూర్ మహాలక్ష్మి అమ్మవారిని మరియు బనశంకరి అమ్మవారిని గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులను పొందడం జరిగినది.ఎమ్మెల్యే కి దేవాలయంలో కమిటీ సభ్యులు శాలువా కప్పి అమ్మవారి చిత్రపటాన్ని జ్ఞాపిక ఇచ్చి ఘనంగా సత్కరించారు ఎమ్మెల్యే మాట్లాడుతూ.కొల్హాపూర్ మహాలక్ష్మి అమ్మవారి ఆశీస్సులతో తెలంగాణ రాష్ట్రం ,గద్వాల నియోజకవర్గంలోని రైతాంగానికి సకాలంలో వర్షాలు పడి రైతులు పండించిన పంటకు మంచి గిట్టుబాటు ధరలు రావాలి రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని అదేవిధంగా ప్రజలందరూ వ్యాపార వ్యవహారాలలో అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో సుఖ సంతోషాలతో నిండు నూరేళ్లు జీవించాలని మనస్ఫూర్తిగా అమ్మవారిని కోరుకోవడం జరిగినది.ఎమ్మెల్యే గారి వెంట వారి మిత్రబృందం సీనియర్ నాయకులు పటేల్ ప్రభాకర్ రెడ్డి, జి. వేణుగోపాల, నందిన్నె ప్రకాష్ రావు స్వామి, ప్రదీప్ స్వామి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలలో బిజెపి పార్టీ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు కృషి చేయాలి.



మన సాక్షి గొంతుక/మల్యాల, నేరెళ్ళ శ్రీనివాస్ బిజెపి మల్యాల మండల అధ్యక్షుడు గాజుల మల్లేశం ఆధ్వర్యంలో మల్యాల లో స్థానిక సంస్థల కార్యశాల ఏర్పాటు చేయడం జరిగింది.ఎన్నికలలో అధిక మొత్తంలో ఎంపీటీసీ స్థానాలు కైవసం చేసుకుని మండల ఎంపీపీ స్థానాన్ని కైవసం చేసుకోవాలని మరియు మల్యాల జెడ్పిటిసిని బిజెపి కైవసం చేసుకోవాలని ఈ కార్యక్రమం ముఖ్య అతిథి జిల్లా సీనియర్ నాయకులు బత్తుల లక్ష్మీనారాయణ జిల్లా ప్రధాన కార్యదర్శి పిలుపు నివ్వడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలలో విఫలం పైన కాంగ్రెస్ పార్టీ 420 హామీల పైన ఇంటింటికి ప్రచారం చేయాలని ఈ సందర్భంగా పిలుపునివ్వడం జరిగింది. 11 సంవత్సరాల కాలంలో నరేంద్ర మోడీ గారు గ్రామీణ ప్రాంతాలలో మెరుగైన సౌకర్యాల కోసం గ్రామ పంచాయతీల అభివృద్ధి కోసం నిధులు మరియు అభివృద్ధి కార్యక్రమాల పైన ప్రజలకు విస్తృత ప్రచారం కల్పించి వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి జెండా ఎగరవేయడం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఈ సందర్భంగా పిలుపునివ్వడం జరిగింది. స్థానిక ఎంపీ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి శ్రీ బండి సంజయ్ కుమార్ సహకారంతో మల్యాల మండలంలో సిసి రోడ్లు నిర్మాణంతోపాటు బోరువల్స్ వేయడం జరిగింది.వచ్చే స్థానిక సంస్థలు ఎన్నికల్లో 52 శాతం బీసీలకు రిజర్వేషన్ కల్పిస్తామని మాయమాటలతో కాలం గడుపుతూ స్థానిక సంస్థలు ఎన్నికలను నిర్వహించకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు భయపడి ఇప్పటివరకు ఎన్నికలు నిర్వహించలేదని ఈ సందర్భంగా అన్నారు. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన గుణపాఠం చెప్పడం కోసం సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు బింగి వేణు. మాజీ ఎంపీటీసీలు సంఘని రవి. కొల్లూరు గంగాధర్ .రాచర్ల రమేష్. కొడుదల రాజయ్య. కిల్లేటి రమేష్. ముదిగంటి రాజు. బొట్ల ప్రసాద్. లక్ష్మారెడ్డి. కోను లక్ష్మణ్. కొండబత్తిని గంగాధర్. పిల్లి రాజశేఖర్. మల్లేశం యాదవ్. పొనగంటి గౌతమ్. కర్బుజా చక్రం గౌడ్.బాలే గంగ స్వామి. పొన్నం సాయి కుమార్. జనగం రాములు. కటకం లత. అవుదుర్తి రమ. కట్ట జ్యోతి. హర్షవర్ధన్, నక్క ఆనందం. బూత్ అధ్యక్షులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.



## బి.పి మెర్సి ఫ్రెంచ్ ఎస్.ఎ ఫిజికల్ ఎడ్యుకేషన్ ఉద్యోగ పదవి విరమణ.

మన సాక్షి గొంతిక గద్వాల జిల్లా ప్రతినిధి విజయ భాస్కర్ జూలై 16 నేడు మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో ఎనుగొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో బి.పి. మెర్సి ఫ్రెంచ్ ఉద్యోగ పదవి విరమణలో మల్దకల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1997-98 పూర్వ విద్యార్థులు పాల్గొని గతంలో ఇక్కడ పనిచేసి. మహబూబ్ నగర్ ఎనుగొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ఉద్యోగ పదవి విరమణ పొందుతున్న సందర్భంగా బి.పి మెర్సి ఫ్రెంచ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ .జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మల్దకల్ పూర్వ విద్యార్థుల 1997-98 బ్యాచ్ విద్యార్థులు మేడం గారి సేవలను గుర్తుచేసుకుంటూ. విద్యార్థుల కొసం నిరంతరం కృషి చేసిన మేడంకు కృతజ్ఞతలు తెలుపుతూ తన యొక్క జీవితంలో ఆయురా రోగ్యాలను పొందాలని కోరుకుం టూ సన్మానం చేయడం జరిగింది ఈ కార్యక్రమాలలో పూర్వ విద్యార్థు లు బస్వరాజ్, ఉప్పరి తిమ్మప్ప, నరసింహయ్య శెట్టి, గట్టు రాయుడు లు పాల్గొన్నారు.

## జీవితం మీద విరక్తి చెంది ఆత్మహత్య చేసుకున్న వృద్ధుడు



మన సాక్షి గొంతుక ప్రతినిధి: రామకృష్ణాపూర్,జూలై 16.రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోనీ గద్దెరగాడి సాయికుటీర్ ఏరియాలో నివాసం ఉండే చింతల సుధాకర్ (71) తరచూ మద్యం తాగుతూ ఇంట్లో కుటుంబ సభ్యులతో గొడవపడేవాడని, ఇంట్లో కుటుంబ సభ్యులతో సరిగ్గా మాట్లాడకుండా ఉండేవాడని, మానసికంగా ఒంటరి అనే ఆలోచనలతో బాధపడుతూ జీవితంపై విరక్తితో బుధవారం ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడని కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లుగా ఎస్సై రాజశేఖర్ తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆషాడ మాస గోరింటాకు వేడుకలు



మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్పల్లి మహిళా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం ఆషాడ మాస గోరింటాకు వేడుకలు మహేశ్వరం నియోజకవర్గం కేంద్రంలో మహిళ అధ్యక్షురాలు కందుల సమతా ప్రకాష్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిధులుగా రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీజ్యోతి బీమ్ భరత్ మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో మహిళల గెలుపునకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ అనిత రెడ్డి, జిల్లా ఇన్చార్జి లక్ష్మమ్మ, జిల్లా వైస్ ప్రెసిడెంట్ కమలమ్మ, బ్లాక్ అధ్యక్షరాలు పద్మారెడ్డి, జనరల్ సెక్రెటరీ సుగుణ రెడ్డి, బడంగపేట్ మున్సిపల్ ప్రెసిడెంట్ అమృతా నాయుడు, జల్పల్లి మున్సిపల్ ప్రెసిడెంట్ నజీమ్ సుల్తానా, కందుకూరు మండలం ప్రెసిడెంట్ కవిత, మీర్పేట్ మున్సిపల్ ప్రెసిడెంట్ పద్మశ్రీ, భారతమ్మ, ప్రభావతి, సరూర్ నగర్ ప్రెసిడెంట్ అరుణ తదితరులు పాల్గొన్నారు.

## వినోద్ రాథోడ్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం




పడమటి తండా గ్రామపంచాయతీ లో ఉచిత వైద్య శిబిరం మనసాక్షిగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం పడమటి తండా గ్రామంలో జూలై 17 నా ఆర్కన్ హాస్పిటల్ వినోద్ రాథోడ్ ఆధ్వర్యంలో పడమటి తండా మరియు ఎన్టీఆర్ తండా గ్రామ ప్రజల కోసం ఉచిత వైద్య శిబిరం మరియు రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నారు మరియు "ఫుల్ బాడీ చెకప్" నిర్వహిస్తున్నారు కావున గ్రామ ప్రజలు అందరు హాజరు కావాలని, సంబందించిన ఏర్పాట్లకు సహకరించాలని కోరుకుంటున్నాను.తేదీ 17-07-2025(గురువారం నందు)సమయం : ఉదయం 9.30 నుండిమధ్యానం 2.30 గంటల వరకుపడమటి తండా, గ్రామ పంచాయతీఆఫీసు నందు.వినోద్ రాథోడ్

## అమరేష్ మాతృమూర్తి పార్థివదేహాన్ని పూలమాలవేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే



మన సాక్షి గొంతిక గద్వాల్ జిల్లా ప్రతినిధి జులై 16 విజయభాస్కర్గద్వాల నియోజకవర్గం కె.టి దొడ్డి మండలం పరిధిలోని ఈర్లబండ గ్రామానికి చెందిన నాయకులు అమరేష్ వాళ్ళ మాతృమూర్తి మృతి చెందారు ఈ విషయం తెలిసిన వెంటనే ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి వారి స్వగృహం చేరుకుని ఆయె పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగినది. ఎమ్మెల్యే గారి వెంటనే మాజీ జెడ్పిటిసి రాజశేఖర్, మాజీ వైస్ ఎంపీపీలు రామకృష్ణ నాయుడు, సుదర్శన్ రెడ్డి నాయకులు వెంకన్న గౌడ్, గోపాల్ రెడ్డి, చంద్రశేఖర్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## సీడ్ పత్తి రైతుల నిరసన కార్యక్రమం

### బీజేపీ జోగులాంబ గద్వాల జిల్లా మాజీ అధ్యక్షులు రామచంద్రారెడ్డి మద్దత్తు

మనసాక్షి గొంతుక గద్వాల జిల్లా ప్రతినిధి జూలై 16 విజయ భాస్కర్ఈ సందర్భంగా రామచంద్రారెడ్డి మాట్లాడుతూ సీడ్ పత్తి రైతులు గత రెండు నెలలు గా కౌలు తీసుకొని, లేబర్ కి డబ్బులు ఇచ్చి, ఎరువు,పురుగు మందులు వాడి దాదాపు ఎకరాకు ఇప్పటి వరకు కౌలు తో కొలుపుకొని 90000/- వరకు పెట్టు బడి ఐనది ఇప్పుడు ఆర్గనైజర్స్, సీడ్ కంపెనీ వార కేవలం 200 పాకెట్స్ తీసుకొంటాము లేదా పంట పీకి వేయండి అనడం చాలా దుర్మార్గం అని గత 35 సంవత్సరాలనుండి ఆర్గనైజర్స్, కంపెనీ వారు భారీ గా లాభాలు పొంద ఇప్పుడు ఈ విధంగా అనడం సరైనది కాదు రైతులు పడించిన పంట మొత్తం కోనేవరకు రైతుల వెంట బీజేపీ ఉంటుంది అని అన్నారు ఈ కార్యక్రమం అయిజ మండలం బీజేపీ అధ్యక్షులు గోపాలకృష్ణ తదితరులు ఉన్నారు....

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక ఎడిటర్: గుండ రాజా
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# దళిత గిరిజన బహుజనులపై ఆధిపత్యం చెలాయిస్తున్న ఝాన్సీ రెడ్డి ...

## ఎలాంటి షోకాజ్ నోటీస్ లేకుండా సస్పెండ్ చేయడం ఆమె దొరతనానికి నిదర్శనం...

## మాజీ మండల అధ్యక్షులు మెరుగు మల్లేశం గౌడ్, జాటోత్ బాలునాయక్, చిట్టిమల్ల మహేష్




మన సాక్షి గొంతుక /తొర్రూర్ జులై 16. తొర్రూర్ పట్టణ కేంద్రంలోని స్థానిక విశ్రాంతిభవనంలో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో సస్పెండ్ కు గురైన తొర్రూర్ మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు మెరుగు మల్లేశం గౌడ్ ఎస్టీ సెల్ నాయకులు జాటోత్ బాలు నాయక్, మాల మహానాడు జిల్లా నాయకులు చిట్టి మల్ల మహేష్ లు సంయుక్తంగా మాట్లాడుతూ.. ఎన్నో ఏండ్ల నుండి కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేకపోయినా అన్నింటినీ అధిగమించి కాంగ్రెస్ పార్టీ కోసం అహర్నిశలు కృషి చేసిన మాలాంటి నాయకులను ఎలాంటి వివరణ లేకుండా సస్పెండ్ చేయించడం చాలా బాధాకరమని ఇప్పటికీ మేము కాంగ్రెస్ పార్టీ లైను దాటకుండా కాంగ్రెస్ పార్టీ లోనే ఉన్న కొంతమంది స్వార్థపూరిత రాజకీయాల కోసం వారి చెప్పుడు మాటలు విని మాపై పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి సస్పెండ్ చేయించడం ఆమె దొరతనానికి నిదర్శనమని తెలిపారు,ఇప్పటికైనా ఎమ్మెల్యే యశస్వి రెడ్డి నియోజకవర్గం పై దృష్టి పెట్టి అసలైన కాంగ్రెస్ వాదులను మీ గెలుపు కోసం కృషి చేసిన నాయకులను కార్యకర్తలను కాపాడుకోవాలని పాత కొత్త అనే తేడా లేకుండా వారి వారి స్థాయికి తగ్గట్టుగా ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు. మీపై తీవ్ర విమర్శలు చేసిన మీ కుమారుడు హనుమాన్ల తిరుపతిరెడ్డిని వదిలేసి కేవలం దళిత గిరిజన బహుజన నాయకులను మాత్రమే సస్పెండ్ చేసి మీరు ఏమి సాధిస్తారని వారు ఆవేదన వ్యక్తం చేశారు, ఈ విధంగా ఎవరు ఏది మాట్లాడినా అందరిని సస్పెండ్ చేసుకుంటూ పోతే చివరగా మిగిలేది మీ కుటుంబ సభ్యులు తప్ప ఏ కాంగ్రెస్ కార్యకర్త ఉండలేరని ఈ పరంపర ఇలాగనే కొనసాగితే తీవ్ర నష్టం జరుగుతుందని, ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ రాబోయే కాలంలో మనుగడలో ఉండాలంటే ఎమ్మెల్యే యశస్విని రెడ్డి చొరవ చూపాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ యొక్క కార్యక్రమంలో మాజీ సర్పంచులు దేవరకొండ శ్రీనివాస్, తమ్మడపల్లి సంపత్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వివిధ కుల సంఘాల బాధ్యులు, మాల మహానాడు డివిజన్ అధ్యక్షులు గోడిశాల నవీన్, యనమాల రాకేష్, ఎమ్మార్పీఎస్ మండల నాయకులు మంద యాకమల్లు, ధర్మారపు శ్రీనివాస్, యనమాల అంజయ్య, వంశీకృష్ణ, అనపర్తి నగేష్, తదితరులు పాల్గొన్నారు.

# చంద్రుతండా స్కూల్లో

# నోట్ బుక్స్, కీట్స్ పంపిణీ:



తిరుమలయపాలెం మండలం పరిధిలోని చంద్రుతండా ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు నోట్ బుక్స్,పెన్స్,పెన్సిల్,పలక మరియు ఇతర వస్తువులతో కూడిన కిట్ ను బుధవారం %దీ=ా% పార్టీ మండల నాయకులు కీసర సంకీర్త్ రెడ్డి విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు అందరూ కూడా ఉపాధ్యాయులు చెప్పిన విధంగా చదువుకుంటూ పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకోని రావాలని ప్రతి విద్యార్థి కూడా కష్టపడి చదువుకొని జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు గ్రామ మాజీ సర్పంచ్ బొడా మంచా నాయక్,%దీ=ా% గ్రామశాఖ అధ్యక్షుడు, బొడా రఘు,బొడా,బాణోత్ అనిల్,బొడా నవీన్,బొడా అఖిల్,బొడా దీన్ కుమార్,బొడా శ్రీను,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# మందమర్రి లో వాహనాల తనిఖీలు



మన సాక్షి గొంతుక ప్రతినిధి: రామకృష్ణాపూర్,జూలై 16.మందమర్రి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రధాన కూడలిలలో తనిఖీలను చేపట్టారు. బుధవారం మందమర్రి ప్రాంతంలో ఏ ఎసై మల్లేష్ ఆధ్వర్యంలో బ్లూ కోర్ట్ సిబ్బంది విశ్వనాథ్, రాజేందర్, సంతోష్‌తో పాటు ఇతర పోలీస్ సిబ్బంది వాహనాల తనిఖీలు చేశారు. వాహన దారుల దగ్గర డ్రైవింగ్ లైసెన్స్, రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్, ఇన్సూరెన్స్ వంటి పత్రాలు ఉన్నాయా లేదా అని పరిశీలించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించి వాహనదారులకు అవగాహన కల్పించారు.



# ప్రధమ వర్ధంతి సందర్భంగా అన్నదాన కార్యక్రమం

మన సాక్షి గొంతుక న్యూస్/రఘునాథ్‌పల్లి:జనగామ జిల్లా రఘునాధపల్లి చెందిన క్రీస్తుశేషులు దేవర రాజన్న గారి ప్రధమ వర్ధంతి సందర్భంగా, వారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో జనగామ జిల్లా కేంద్రంలోని రాజరాజేశ్వరి వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పవన్ కళ్యాణ్ హెల్పింగ్ పీపుల్స్ జనగామ జిల్లా అధ్యక్షుడు జోగు భాస్కర్,నరేంద్ర పవన్,మద్దూరి రమేష్,శంకర్,కర్రె రాజశేఖర్,జోగు ఉదయ్,శీను,శివ సాయి,రంజిత్,మను తదితరులు పాల్గొన్నారు.

## విచారణ ప్రక్రియను వేగవంతం చేయాలి




స్టేషన్ ఘన్‌పూర్, జూలై 16, (మనసాక్షి గొంతుక): రెవెన్యూ సదస్సులో వచ్చిన సమస్యల విచారణ ప్రక్రియ వేగవంతం చేయాలని కలెక్టర్ రోహిత్ సింగ్ అన్నారు. బుధవారం అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ స్టేషన్ ఘన్‌పూర్, చిల్పూర్ మండల తహసీల్దార్ కార్యాలయాలను సందర్శించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులను ఎన్ని పరిష్కరించారు ఏవిధంగా చేస్తున్నారని తహసీల్దార్ లను అడిగి తెలుసుకున్నారు. సమస్యలను క్షేత్రస్థాయిలో విచారణ ప్రక్రియ వేగవంతం చేయాలని సూచించారు. సిసిఎల్ ఎ కమీషనర్ ఆదేశాల మేరకు పది రోజుల్లో ధరఖాస్తులను పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ డిఎస్ వెంకన్న, తహసీల్దార్ వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ గూటికి.... బీజేపీ పక్షులు

## చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆధ్వర్యంలో చేరికలు

మన సాక్షి గొంతుక/మల్యాల, నేరెళ్ళ శ్రీనివాస్ మల్యాల మండలం నూకపల్లి గ్రామానికి చెందిన బిజెపి నాయకులు మాజీ ఉప సర్పంచ్ నులుగొండ సురేష్ బాబు తన అనుచరులతో కలిసి చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పూచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీ లో చేరడం శుభపరిణామన్నారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించబోతుందన్నారు. ఈ కార్యక్రమం లో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని మల్లీశ్వరి-శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీపీ దారం ఆదిరెడ్డి, మండల అధ్యక్షులు దొంగ ఆనంద రెడ్డి, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శనిగరపు తిరుపతి,మ్యాక లక్ష్మణ్,మిట్రీ శ్రీను,బివి రమణ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

# విత్తనపత్తి రైతుల సమస్యలు పరిష్కరించాలి



మన సాక్షి గొంతుక గద్వాల జిల్లా ప్రతినిధి విజయభాస్కర్ జూలై 16 జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్ కుమార్.జోగులాంబ గద్వాల జిల్లా విత్తన పత్తి రైతుల సమస్యలు పరిష్కరించాలని అయిజ మండలం బింగిదొడ్డి స్టేజ్ దగ్గర రైతులు పెద్ద ఎత్తున చేరుకుని రోడ్డుపై బైఠాయించి నిరసన కార్యక్రమం చేపట్టారు. అట్టి ధర్నా కార్యక్రమంలో రైతులకు మద్దతుగా నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్ చేరుకొని రైతుల పక్షాన సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ30 సంవత్సరాలుగా విత్తనపత్తి రైతులు పంటను సాగు చేస్తున్న కూడా, జీవనోపాధి కోల్పోయి, రైతుల చెమట నువ్వు రక్తాన్ని తాగి వ్యాపారం చేస్తున్న సీడ్ ఆర్గనైజర్లు, కంపెనీలు, దోపిడీ వలన అనేక రకాలుగా రైతులు మోసపోతున్నారని అన్నారు. రైతు కమిషన్ ఆదేశాలను బేఖాతర్ చేస్తున్న ఆర్గనైజర్లపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఫెయిల్ కాకున్నా ఫెయిల్ అయినట్లు చెప్పి రైతులను ఈ మధ్యవర్తులు దోపిడీలు చేస్తున్నారని, దీని ద్వారా చాలా మంది రైతులు భూములు కోల్పోయారని దీని ద్వారా రైతులు అనేక రకాలుగా అప్పుల ఊబిలో కూరుకుపోయారని మండిపడ్డారు. ఈ జిల్లాలో కేవలం 40 మంది ఆర్గనైజర్లు 40 వేల మంది రైతుల జీవితాలను నాశనం చేశారని, ఈ విషయాలన్నీ రాష్ట్ర రైతు కమిషన్ దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. అయినా రైతు కమిషన్ ఆదేశాలను కంపెనీలు మరియు ఆర్గనైజర్లు కుమ్మక్కై బేఖాతర్ చేస్తున్నారని అన్నారు గతంలో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో కంపెనీ ప్రతినిధులతో సమావేశం నిర్వహించి జీవోటీ ఫలితాలలో ఫెయిల్ కాకున్నా ఫెయిల్ అయినట్లు నిర్ధారించడంతో రీ షాంపిల్ పెట్టాలని డిమాండ్ చేయగా దానికి హామీ ఇవ్వడం జరిగిందన్నారు. రైతుల శ్రమ దోపిడిని ఆర్గనైజర్లు పట్టి పీడిస్తున్నారని, రైతుల మాత్రం భూములు కోల్పోయి అప్పుల ఊబిలో ఉంటే, ఆర్గనైజర్లు మాత్రం కోట్లకు పడగలెత్తారని ధ్వజమెత్తారు.ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ బుచ్చిబాబు జిల్లా కార్యదర్శి లవన్న మరియు నాయకులు రైతులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## స్థానిక సంస్థల ఎన్నికల్లో

## కాంగ్రెస్ పార్టీ విజయ దంఖ మోగిస్తాం.....

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:జనగామ పట్టణ 13వ వార్డు కాంగ్రెస్ అధ్యక్షులు మిద్దెపాక స్టాలిన్ అధ్యక్షతన వార్డు సమావేశంకు ముఖ్య అతిదులుగా జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి,మాజీ మున్సిపల్ కౌన్సిలర్ మేడ శ్రీనివాస్,మాజీ మున్సిపల్ కౌన్సిలర్,డిప్యూటీ ఫ్లోర్ లీడర్ గాదేపాక రామచందర్ 16వ వార్డు అధ్యక్షులు గాదేపాక ప్రసాద్,30వ వార్డు అధ్యక్షులు మంతపూరి ప్రకాష్,సీనియర్ నాయకులు ఉడుగుల నర్సింగరావు పాల్గొన్నారు.మేడ శ్రీనివాస్ మాట్లాడుతూ గత టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రభుత్వ పథకాలను పేద ప్రజలకు అందించకుండా, ధనార్జన ధ్యేయంగా పనిచేశారని,ప్రజల పేర పథకాలు రచించి అందిన కాడికి దండుకున్నారని,పర్సంటేజ్ల ప్రభుత్వంగా మారి ప్రభుత్వ ఆస్తులను దిగమింగారని వారు అన్నారు.ప్రస్తుత తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వ పాలనలో ప్రజలకు వారధిగా పార్టీ నాయకులు కార్యకర్తలు పనిచేయాలని,ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న పథకాలు ఉచిత కరెంటు,సబ్సిడీ గ్యాస్,మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,పేద ప్రజలకు సన్నబియ్యం,మరియు అర్హులైన వారందరికీ తెల్ల రేషన్ కార్డులు, ఆరోగ్యశ్రీ పథకంను 5 లక్షల నుండి 10 లక్షల వరకు పెంచి ఈ ప్రభుత్వం ప్రజలకు తోడుగా ఉన్నదని,ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక కూడా అర్హులైన వారిని అందించామని,రానున్న రోజుల్లో దశల వారిగా వారిని గుర్తించి అందే విధంగా కృషి చేస్తామని,ఈ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని కాంగ్రెస్ పార్టీ పేదల కు అండదండగా ఉంటుందని మరోసారి రుజువైందని వారు అన్నారు.ప్రజాపాలనలో ప్రభుత్వము అందిస్తున్న పథకాలను ప్రజలకు వివరిస్తూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆశీస్సులతో మెజార్టీ సీట్లు సాధించి జనగామ మున్సిపల్ ను కైవసం చేసుకోవాలని అన్నారు. 16వ వార్డు మాజీ మున్సిపల్ కౌన్సిలర్ గాదపాక రామచందర్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చినా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని,ప్రభుత్వము అందిస్తున్న పథకాలను ప్రతి వార్డులో ప్రతి కుటుంబానికి అందేలా పనిచేయాలని,వార్డులోని ప్రతి కుటుంబానికి సంబంధించిన సంక్షిప్త సమాచారము కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గుర్తించాలని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఇల్లందుల బిక్షపతి,జాలిగం పరశురాములు, ఉప్పరి మమత,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వంగపల్లి శ్యామ్,మైనార్టీ సెల్ సీనియర్ నాయకులు మహమ్మద్ సలీం పాషా,తోట సునీల్,తిప్పారపు అనిల్,మహమ్మద్ జబ్బర్,కొడిశాల అశోక్, కిఇల్లెందుల సుధాకర్,ఎస్సీ సెల్ వార్డు అధ్యక్షులు గొర్రె ఉమేష్, తోట జాన్,బిసి సెల్ వార్డు అధ్యక్షులు దుస్స నరేష్,ఎనగందుల బిక్షపతి,తిప్పారపు రామచందర్, నర్రా భాస్కర్,13వ వార్డు యూత్ అధ్యక్షులు చింతల సాయి,గొంగళ్ల సాయి చరణ్,ఎర్ర పరమేష్,నాగిళ్ల సాయి,తోకల హరీష్,బోల్లపల్లి సాయి,బొంకురి రాకేష్,పల్లె శ్రీనాథ్, 16వ వార్డు సీనియర్ నాయకులు ఏదునూరి యాదగిరి,కడకంచి రమేష్,కడకంచి నరసయ్య, తదితరులు పాల్గొన్నారు.